

గార్ల: కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

## ఆడబిడ్డలకు వరం.. కళ్యాణలక్ష్మి

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

గార్ల, ఆగస్టు 21 : కళ్యాణలక్ష్మి ఆడబిడ్డలకు వరంలాంటి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో 73 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. నియోజకవర్గంలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో మంగమ్మ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రామారావు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ..**

గార్ల: జీవంచిపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది యాదగిరి రావు (56) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కనకయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు రామారావు, భూక్యా నాగేశ్వరావు, శ్రీను, కిషన్ లెనిన్ పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

గార్ల, ఆగస్టు 21 : ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు వరకు రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాస్థితులకు నష్ట పరిహారం అందించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ రైతులకు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. సీపీఎం నాయకులు వెంకటేశ్వర్లు, ఎడ్ల వెంకటేశ్వర్లు, రాజారావు, శాంతికుమార్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

డోర్నకల్: ముల్కలపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ బధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే సంక్షేమంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మాజీ సర్పంచ్ రాంప్రసాద్ , మాజీ ఉప సర్పంచ్ శేషయ్య, జగదీశ్ పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **హలావతు భారతి**, W/o : బిచ్యా, **వయస్సు : 46** సం||లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :** ఇ.నెం. 3-139, గుర్రప్పతండ, ఎర్జెర్ల, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** గ్రామపంచాయితి గుర్రప్ప తండ, (పాత గ్రామపంచాయితి ఎర్జెర్ల), మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల ఎర్జెర్ల రెవిన్యూ గ్రామములోని గుర్రప్పతండ గ్రామ పంచాయితి ఇ.నెం. 2-137, Assessment No. 369నకు సంబంధించిన R.C.C. కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణం 702 చ||ఫీట్లు A.C. Sheet కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణం. 234 చ||ఫీట్లు మరియు గృహముతో సహా మొత్తం స్థలము విస్తీర్ణం. 348.44 చ||గ||లు, సమము 291.34 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. 7516/2024** గల ఆస్తికి హద్దులు : **తూర్పు :** దాత స్థలము, **పడమర :** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** హలావతు మంగ్య గారి స్థలము, **దక్షిణం :** హలావతు భీమా గారి గృహము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## ఫేక్ కాల్స్‌కు స్పందించొద్దు

నెల్లికుదురు, ఆగస్టు 21 : ఫేక్ ప్రొఫైల్ ఫొటోలతో పోలీసులమంటూ ఫేక్ వాయిస్, వీడియో కాల్స్‌ని నమ్మి మోసపోవద్దని ఎస్సై సీహెచ్ రమేశ్ బాబు సూచించారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడుతూ పై ఫోటోలో చూపిన విధంగా ఫ్రొఫైల్‌తో వాట్సాప్ వాయిస్ కాల్స్, వీడియో కాల్స్ చేస్తూ మేము పోలీసు వాళ్లం మాట్లాడుతున్నాం.. మీ అబ్బాయి గ్యాంగ్ రేప్‌లో, డ్రగ్స్ కేసులో నిందితుడుగా ఉన్నాడు.. మీరు తక్షణమే రూ.50 వేలు పంపిస్తే మీ అబ్బాయిని కేసులో నుంచి తప్పిస్తామని బ్లాక్‌మెల్ చేస్తున్నారు. నిజమైన పోలీసులు ఇలాంటి ఫోన్లు చేయరన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

**CHANGE OF NAME**

I, Syed Rafeeq Ahmed s/o Syed Habeeb Ahmed(New NAME) now lately called Syed Rafeeque Ahemed S/o Syed Habeeb Ahmed(Old Name)and resident of H.NO.11-23-2230, L B Nagar, Warangal, TS do herebysolemnly declare.

**బోర్‌వెల్స్**

★ అశోక్ బోర్‌వెల్స్-6 1/2, 4 1/2 బోర్లు బావిలో సైడు, నీలువు బోర్లు వేయబడును. పాతబోర్లు ప్రెసింగ్, రీబోర్ చేయబడును. హన్మకొండ, మడికొండ. సంప్ర|| కె.అశోక్ సెల్: 9010735264
NTW-00000

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK SEPTIC TANK CLEANING AND REPAIRING

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

**PLOT FOR SALE**

★ హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565


## ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలి

● మాజీ ఎంపీ కవిత
● నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 21 : ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బుధవారం పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం.. రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేయక పోవడంతో గ్రామాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ రుణమాఫీలో అనేక సాకులు చూపి దాటవేసే దోరణి వ్యవహరిస్తోందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు.. గురువారం జిల్లాలో రైతురుణమాఫీపై ధర్నా కార్యక్రమాలు ఉన్నాయని, పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట నిర్వహించే ధర్నాకు ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ ధర్నా ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగుతుందన్నారు. జిల్లాలోని రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

**నేటి ధర్నాను జయప్రదం చేయాలి..**

చిన్నగూడూరు/కురవి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆదేశానుసారం కురవిలో చేపట్టనున్న రైతుల ధర్నాను విజయ వంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు లాలయ్య కోరారు. చిన్నగూడూరు మండలకేంద్రంలో నిర్వహించనున్న రైతు ధర్నాను బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని పార్టీ అధ్యక్షుడు రాం సిం గ్ పిలుపునిచ్చాడు. బుధవారం ఆయన స్థానిక విలే కరులతో మాట్లాడారు. నాయకులు వచ్చి ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

## ఎమ్మెల్సీ రవీందర్‌రావును విమర్శించడం సరికాదు

**మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి**

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 21 : ఎమ్మెల్సీ రవీందర్‌రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు అంజయ్యకు లేదని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై, కేటీఆర్, హరీశ్‌రావుపై మాట్లాడిన తీరును చూసి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు రైతులకు న్యాయం చేసేలా పాలన ఉండాలని, వ్యక్తులను దూషించొద్దని మాట్లాడారన్నారు. కానీ, సీఎం రేవంత్‌రెడ్డిపై మాట్లాడిన మాటలకు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు అంజయ్య ప్రెస్‌మీట్ పెట్టి రవీందర్‌రావుపై వ్యక్తిగతంగా అసభ్యకర పదజాలంతో దుర్భషలాడం సరికాదన్నారు. అంజయ్య మళ్లీ పురాలోచన చేసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

ఎన్నో ఏండ్ల నుంచి నిరుపేదల సమస్యలపై రవీందర్ రావు పోరాటం చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులరుణ మాఫీపై మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు మంగళంపల్లి కన్న, వెంకన్న, వేణు మాదవ్, రామక్రిష్ణ, రంజిత్, శ్రీను, వెంకన్న, శంకర్ పాల్గొన్నారు.



దంతాలపల్లి ఏపీజీవీ బ్యాంక్‌లో ఉన్న రైతులు

## బ్యాంకుల వద్ద రైతుల ఇబ్బందులు

దంతాలపల్లి, ఆగస్టు 21 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం.. విడుతల వారీగా రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలుపుతుండడంతో ఎవరికీ రుణమాఫీ అయిందో ఎవరికి కాలేదో తెలియని పరిస్థితుల్లో ఉన్న రైతులు పనులు మానుకొని ప్రతి రోజూ బ్యాంకుల చుట్టూ తీరుగుతున్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఏపీజీవీ బ్యాంకు వద్దకు రైతులు పెద్ద సంఖ్యలో చేరుకోగా, ఒకరిపై ఒకరు తోచుకునే పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు చేరుకొని అదుపు చేశారు.

## జన విజ్ఞాన వేదిక మండల కమిటీ ఎన్నిక



మండలాధ్యక్షుడు యాకన్న

నెల్లికుదురు. ఆగస్టు 21 : జన విజ్ఞాన వేదిక నెల్లికుదురు మండల నూతన కమి టీ ఎన్నిక నిర్వహణ స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాలలో బుధవారం జరిగింది. కమిటీ ఎన్నిక నిర్వ హణాధికారిగా జిల్లా ఉపాధ్యక్షుడు చిర్రయకాంతం గౌడ్ పాల్గొని నూతన కమిటీ మండలాధ్యక్షుడిగా దేశెట్టి యాకన్న, ప్రధాన కార్యదర్శిగా మర్స కట్ల అనిల్ కుమార్, కోశాధికారిగా కందికొండ బాబు, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు , సతీశ్, కన్వీనర్లుగా ఎండీ సలీం, ఎం పదీప్ కుమార్, హెల్త్ కన్వీనర్ అరుణ, సైన్స్ కన్వీనర్‌గా లాడే మహేందర్, ఎడ్యుకేషన్ కన్వీనర్‌గా భూక్యా నాగేశ్వరరావు, సమతా కన్వీనర్‌గా ఏ భవాని సోషల్ మీడియా కన్వీనర్‌గా కొత్త సుభాష్, గౌరవ అధ్యక్షుడిగా మునిగవీడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, కూరపాటి వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారుడిగా ప్రకాశ్ బాబు, రఘురాంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు కవిరాజ్, సుధాకర్, నాన్ టీచింగ్ స్టాఫ్ రమ, లక్ష్మణ్, గౌరీ శంకర్, బిచ్చు పాల్గొన్నారు.



తొర్రూరులో అమరవీరుల స్థూపం వద్ద మౌన దీక్ష

## దోషులను శిక్షించాలని దీక్ష

తొర్రూరు, ఆగస్టు 21 : కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటనలో నిందితులను శిక్షించాలని కోరుతూ శ్రీవాణి ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరుణి వారి ఆధ్వర్యంలో మౌన దీక్షను చేపట్టారు. తొర్రూరులోని అమరవీరుల స్థూపం వద్ద నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఎస్ నాగవాణి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను, హింసను ప్రేరేపించే అంశాలను అరికట్టేలా ప్రభుత్వాలు కఠిన ఆంక్షలను అమలులోకి తీసుకురావాలన్నారు. లయన్స్ సేవా తరుణి అధ్యక్షురాలు వాణి, న్యాయవాది విజయ, మహిళా ఉపాధ్యాయులు రాజసుకన్య, రేణుక, సబియా భాను, హేమావతి, వందన, జ్యోతి, భాగ్య, సేవా తరణి సభ్యులు రాధిక ,ఉమ, భాగలక్ష్మి, ఉపాధ్యాయులు సంఘీభావం ప్రకటించారు.

## నిందితులను శిక్షించాలి

దంతాలపల్లి, ఆగస్టు 21: మెడికల్ కళాశాల వైద్య విద్యార్థినిని హత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను శిక్షించాలని కోరుతూ సీపీఐ ఎంఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ, రాస్తారోకో చేశారు. అనంతరం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి గోడిశాల మనోజ్, ఉమేశ్, ప్రసాద్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక

నర్సింహులపేట, ఆగస్టు 21 : జన విజ్ఞాన వేదిక మండల కమిటీని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. మండలంలోని పెద్ద నాగారం ఉన్నత పాఠశాలలో జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా తాళ్ల మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా దాసరోజు శేషుకుమార్, ప్రధాన కార్యదర్శిగా భూక్యా నగేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాకాంతంగౌడ్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థుల భవిష్యత్ సైన్స్‌తో ముడిపడి ఉన్నదన్నారు. శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. జిల్లా నాయకులు యాకన్న , హెచ్ఎం జానకి సుమన , ఉపాధ్యాయులు సికిందర్, లచ్చు, రవి, వెంకటేశ్వర్లు, బాలాజీ, నర్సింహులు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## వర్గీకరణ నిర్ణయం రాజ్యాంగ వ్యతిరేకం

తొర్రూరు, ఆగస్టు 21 : ఎస్సీ వర్గీకరణ విషయంలో రాజ్యాంగ వ్యతిరేక నిర్మాణాన్ని తీసుకునే ఏ న్యాయ వ్యవస్థకు లేదని జాతీయ మాల మహానాడు జిల్లా యూత్ నాయకుడు రాకేశ్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంపై న్యాయవ్యవస్థ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం మాల మహానాడు ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ తీర్మానం లేకుండా ఆర్టికల్-341ని సవరించే అధికారం ఎవరికీ లేదన్నారు. రాజ్యాధికారానికి దూరం చేసే వర్గీకరణ వాదాన్ని బొందపెట్టాలన్నారు. బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్, జాతీయ మాలమానాడు మండలాధ్యక్షులు అనపర్తి నాగన్న, శ్రీనివాస్, బీఎస్పీ మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీకాంత్, వరుణ్, రాజుకుమార్, కిరణ్, ధర్మయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలి

మహబూబాబాద్ రూరల్ , ఆగస్టు 21 : సుప్రీంకోర్ట్ తీర్పును అనుసరించి రాష్ట్రం వెంటనే ఎస్సీ వర్గీకరణను చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కోండ్ర ఎల్లయ్య అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎలయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆర్డినెన్స్ తీసుకొచ్చి వెంటనే వర్గీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రాధ, సమ్మయ్య, వీరన్న పాల్గొన్నారు.

## అమ్మఒడి అశ్రమాన్ని సందర్శించిన జడ్జి

దంతాలపల్లి, ఆగస్టు 21 : మండలంలోని పెద్ద ముప్పారంలోని అమ్మఒడి అనాథ అశ్రమాన్ని బుధవారం తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, చైర్మన్ మండల న్యాయసేవా సంస్థ మట్టా సరిత పరిశీలించారు. ప్రపంచ సీనియర్ సిటిజెన్స్ డే సందర్భంగా అశ్రమానికి వచ్చి వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, అశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు అందజేస్తున్న జడ్జి సరిత

## తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

**నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి**

కురవి, ఆగస్టు 21 : మండల కేంద్రానికి చెందిన అక్షయ సెలూన్ యజమాని డీ సత్యనారాయణ (చిన్న) (48) అనారోగ్యంతో మంగళవారం రాత్రి ఖమ్మం దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా, బుధవారం మృతదేహన్ని స్వగృహంలో తీసుకొని రాగా, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, జిల్లా టౌన్ ప్రెసిడెంట్ అజయ సారధి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడికి ఒక్కతే కుమార్తె అక్షయ ఉండడంతో తండ్రికి తల కొరివి పెట్టి రుణానుబంధం తీర్చుకొంది. బీఆర్ఎస్ నాయకులు బాదె నాగయ్య, దడిగెల రవి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నారాయణ రాజేందర్ కుమార్, మోహన్ రావు, బెడద వీరన్న, రమేశ్, సీపీఐ నాయకులు రాజన్న, వెంకన్న పాల్గొన్నారు.

## వార్షిక రుణ ప్రణాళిక విడుదల

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 21 : 2024-25 వార్షిక రుణ ప్రణాళిక యాక్షన్ ప్లాన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విడుదల చేశారు. జిల్లాలో 2024-25 సంవత్సరానికి జిల్లా రుణాల లక్ష్యం 4581.31 కోట్ల రూపాయలని, అందులో పంట రుణాలు 1847.31 కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ సత్యనారాయణ మూర్తి, బీసీ వెల్ఫేర్ అధికారి నర్సింహారావు, డీపీవో అభిమన్యుడు, హే మంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా విజయ నిర్మల

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 21 : మానుకోట జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా విజయ నిర్మల నియమితులయ్యారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు ఖమ్మం జిల్లాలో రైతు శిక్షణ కేంద్రం ఉప సంచాకుడిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సాధారణ బదిలీపై విజయ నిర్మల నియమితులయ్యారు. గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు.

## 'అక్రమాలపై విచారణ జరపాలి'

బయ్యారం ఆగస్టు 21 : బయ్యారం సహకార పరపతి సంఘంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని మహిళా రైతు సుంకరి రజిని కోరారు. బుధవారం ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బయ్యారం సొసైటీలో సిబ్బంది అక్రమాలు, అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## 108 అంబులెన్స్‌ల తనిఖీ

కురవి, ఆగస్టు 21: మండలకేంద్రంలోని 108 అంబులెన్సులను మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ బుధవారం తనిఖీ చేశారు. వాహనాల్లో వైద్య పరికరాలను, వాటి పనితీరును పరిశీలించారు. అంబులెన్స్‌లో రికార్డులను, మందులను పరిశీలించి వాహనాలను తరుచుగా మెయింటనెన్స్ చేయించుకోవాలన్నారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండి సేవాలందించాలని సూచించారు. ప్రమాద బాధితులు, అనారోగ్య పీడితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పైలట్ జక్కుల వీరన్న, ఈఏంటి వెంకన్నలు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన స్టేట్ చైర్మన్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 21 : పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా గ్రంథాలయంను బుధవారం రాష్ట్ర చైర్మన్ రియాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులు చదువుకొని రాణించాలన్నారు. గ్రంథాలయంలో విజ్ఞానం, వివేకవంతులై సమాజంలో మంచి స్థాయికి రాణించాలన్నారు. గ్రంథాలయ పాఠకులు స్టడీ మెటీరియల్ వినియోగించుకుంటూ కాంపిటేటీవ్ ఎగ్జామ్‌లో మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. తెలంగాణలో గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంతాలయ సెక్రటరీ శ్రీలత, లైబ్రేరియన్ విజేందర్, భూలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పగిడిద్దరాజు ఆలయంలో పూజలు

గంగారం, ఆగస్టు 21 : ఆదివాసీలు ఆరధ్యాదైవం సమ్మక్క-సారక్క వనదేవతలు మండల పరిధిలోని పునుగొండ్ల గ్రామంలో కొలువుదీరిన సమ్మక్క భర్త పగిడిద్దరాజు ఏటా పాట్టపండుగ జరుపుకోవడం ఆదివాసీల ఆనవాతీ, కాగా, బుధవారం ఆలయ పూజార్లు ఆలయం శుద్ధి చేసి పూజా సామగ్రిని సిద్ధం చేశారు. గురువారం ఉదయం నుంచి ఆలయంలో గ్రామస్తులు ప్రత్యే పూజలు చేయనున్నట్లు ఆలయ పూజర్లు పెనక రాజేశ్వర్, సురేందర్. పురుషోత్తం తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై శ్రద్ధ పెట్టాలి : డీఎంహెచ్‌వో

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 21 : సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మురళీధర్ సూచించారు. బుధవారం జిల్లాలోని వివిధ పీహెచ్‌సీ వైద్యులతో సమీక్షా సమావేశంను నిర్వహించారు. ప్రజ లు జ్వరాలు భారిన పడకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుధీర్‌రెడ్డి, శ్రవణ్, రాజు, గీత పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి భవనం నిర్మిస్తాం

గూడూరు, ఆగస్టు 21: మండలంలోని గ్రంథాలయాన్ని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలను, న్యూస్ పేపర్లు, వివిధ నవలు పరిశీలించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గూడూరు గ్రంథాలయానికి సొంత భవనం లేదని, భవనం నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సీరోలు మండల వ్యవసాయాధికారిగా రాజు

కురవి, ఆగస్టు 21 : సీరోల్ మండల వ్యవసాయాధికారిగా ఛాయా రాజు బాధ్యతలు బుధవారం తీసుకున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో టెక్నికల్ అధికారిగా విధులు నిర్వర్తించి, సీరోలుకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం మండలంలోని తాళ్లసంకీస క్లస్టర్ రైతువేదిక, కాంపెల్లి క్లస్టర్ రైతువేదికను సందర్శించారు. రైతుల నుంచి రుణమాఫీ వివరణ తీసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సినవసరం లేదని చెప్పారు. అదేవిధంగా మన్నెగూడెం క్లస్టర్‌కు వై కర్ణ, కాంపల్లి క్లస్టర్‌కు భరత్, చింతపల్లి క్లస్టర్ జీ సురేశ్, తాళ్ల సంకీస క్లస్టర్‌కు ఎం రమేశ్ ఏఈవోలుగా బాధ్యతలు తీసుకున్నారు.

## మునగ, పండ్ల మొక్కల పంపిణీ

కేసముద్రం, ఆగస్టు 21: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం ఐటీసీ భద్రాచలం వారి సహకారంతో ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ రైతులకు మామడి, జామ, నిమ్మ, సపోట, దానిమ్మ వంటి పండ్ల మొక్కలను, మునగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండ్ల, మునగ మొక్కలను పొలం గట్లపై పెంచాలని సూచించారు. దీని ద్వారా ప్రజలకు పండ్లు లభించడంతో పాటుగా, వాతావరణ కాలుస్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సంకు శ్రీపాల్‌రెడ్డి, కొప్పుల మల్లారెడ్డి, వీరస్వామి, వీరయ్య, సుమన్, శ్రీనివాస్, బాబు, కంపెనీ ప్రతినిధులు రమేశ్, దాసు ఉన్నారు.

## మందుల కొరత లేకుండా చూడాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 21 : ప్రభుత్వ దవాఖానలో మందుల కొరత లేకుండా చూడాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అత్యధికంగా గిరిజనులు ఉన్నారని, ప్రైవేట్ దవాఖానకు వెళ్లే ఆర్థిక స్థోమత లేని వారు ఎక్కువ ఉన్నారని, కాగా, ప్రభుత్వం దవాఖానల్లో సరైన వైద్యం ఇవ్వక రాసిన మందులు ఇవ్వక రోగులు ఇబ్బందుల పడుతున్నారని ఆరోపించారు. సూర్యం, యాకయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోవాలి

కేసముద్రం, ఆగస్టు 21 : మండలంలోని కేసముద్రం విలేజీలో ఖాళీ స్థలానికి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామానికి చెందిన సట్ల తేజస్విణి తెలిపారు. ఆమె తిలిపిన వివరాల ప్రకారం.. పంచాయతీలో పని చేసే రాము అనే ఉద్యోగి.. తమ తల్లి సట్ల యాద లక్ష్మి పేరుమీద ఉన్న ఇంటి స్థలాన్ని కదిరె మంజుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపింది. గ్రామంలోని ఖాళీ స్థలాన్ని సైతం ఇంటి నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించింది. ఈ మేరకు అతడి చర్యలు తీసుకోవాలని కోరారు.

## పీడిత ప్రజల ఆశాజ్యోతి రంగన్న

బయ్యారం, ఆగస్టు 21 : పీడిత ప్రజల పక్షాన పోరాడిన ఆశాజ్యోతి కామ్రెడ్ చేపూరి రంగన్న అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు, గౌని ఐలయ్య కొనియాడారు. మండలంలోని కారుకొండలో చేపూరి రంగన్న స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుంచి నేటి గోదావరిలోయ ప్రతిఘటనా పోరాటాల వరకు పీడిత ప్రజలకు విముక్తి కోసం కమ్యూనిస్టు విప్లవకారులు త్యాగాలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఐలయ్య, సీతారామయ్య, సత్యనారాయణ పద్మ, మురళీకృష్ణ, నరసింహ, నాగేశ్వరరావు, లింగన్న, సమ్మయ్య, నాగేశ్వరరావు, సమ్మక్క, వీరస్వామి , రామగిరి భిక్షం పాల్గొన్నారు.

## 'రుణమాఫీలో సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు లెక్కలు'

డోర్నకల్, ఆగస్టు 21: రైతుల రుణమాఫీలో సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు లెక్కలు చూపుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం డోర్నకల్ సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అర్హులైన రైతులకు వివిధ కారణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ జరగకుండా చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా గ్రామ స్థాయిలో రైతులు నుంచి ఫిర్యాదులు తీసుకుని, రైతులకు రుణమాఫీ చేయాలని కోరారు.

## పెండింగ్ డీఏ విడుదల చేయాలి

దంతాలపల్లి, ఆగస్టు 21: ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షుడు బండా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వివిధ పాఠశాలలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెడింగ్ డీఏ విడుదల చేసి పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, హరిబాబు, మహేందర్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆలయంలో నైమిశారణ్య పీఠాధిపతుల ప్రవచనం

కురవి, ఆగస్టు 21: మండలకేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో బుధవారం నైమిశారణ్య పీఠాధిపతి పూజ్య శ్రీ బాలా బ్రహ్మానంద సరస్వతి వారిచే వీరభద్ర తత్వ పురాణ విజ్ఞానంపై ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు పీఠాధిపతులు వీరభద్రుని తత్వం, వారి జననం గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సంఘం పోరాట ఫలితంగానే పంచాయతీ కార్యదర్శి విధుల్లోకి ..

కురవి, ఆగస్టు 21 : గిరిజన సంఘం పోరాట ఫలితంగా బలపాల పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కు న్యాయం జరిగిందని గిరిజన సంఘం జిల్లా నాయకుడు కిషన్ నాయక్ అన్నారు. కురవి మండల కమిటీ సమావేశం బానోత్ దేవనాయక్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. గతంలో ఉన్న అధికారులు రమేశ్ నాయక్‌ని విచారణ చేయకుండా సస్పెండ్ చేశారన్నారు. గిరిజన సంఘం చొరవతో పంచాయతీ కార్యదర్శికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, డీపీవోలకు రమేశ్‌కు జరిగిన అన్యాయంపై వివరించామని వారి స్పందించి, రమేశ్‌కు న్యాయం చేశారన్నారు. గిరిజన సంఘం తరుపున అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సీతారాం నాయక్, రాందాస్ నాయక్ పాల్గొన్నారు.